ప్రజాశక్తి

శుక్రవారం 8 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

డిఆర్‌డిఎలో

వసూళ్ల పర్వం!

- పథకాల పేరుతో సొమ్ము స్వాహా
- బలవంతంగా యూనిట్లను అంటగడుతున్న వైనం
- రుణ లబ్ధిదారులపై అదనపు భారాలు
- బాపట్ల కేంద్రంగా రూ.లక్షలు చేతులు మారుతున్న వైనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఎ)లో వివిధ పథకాల పేరుతో లక్షల రూపాయల మేర సొమ్ము స్వాహాకార్యం జరుగుతుందని ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. సంస్థ ద్వారా జిల్లాలో అమలు కావాల్సిన పలు పథకాల పేరుతో మహిళా గ్రూపు సభ్యుల నుంచి, రుణగ్రహీతల నుంచి పెద్ద ఎత్తున నగదు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెర్ప్ అధికారులు, జిల్లా మంత్రి, ఎంపీల పేర్లు చెప్పి నిధుల స్వాహాకు పాల్పడుతున్నట్లు సమాచారం.

జిల్లాలో ఉన్న గ్రూపు సభ్యులకు ఐడి కార్డుల పేరుతో లక్షల రూపాయల సొమ్ము చేతులు మారినట్లు చెబుతున్నారు. జిల్లాలో పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళలు అందరికీ ఐడి కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కొక్క ఐడి వాస్తవ ఖరీదు రూ.25 కాగా గ్రూపు సభ్యుల నుంచి ఒక్కొక్క కార్డుకు రూ.58 చొప్పున వసూలు చేశారు. జిల్లాలో 3 లక్షలా 31 వేల మంది వరకు సభ్యులుండగా వారి నుంచి ఐడి కార్డు అసలు ఖరీదు పోను అదనంగా కోటి రూపాయల మేర జిల్లాలో వసూళ్లు జరిపారు.

జిల్లా డిఆర్‌డిఎలో ఉన్న 33,179 ఉన్న గ్రూపులకు రికార్డు పుస్తకాల కొనుగోలులో అక్రమాలకు పాల్పడ్డారు. ఒక రికార్డు సెట్ వాస్తవ ఖరీదు రూ.150 కాగా రూ.245 చొప్పున వసూళ్లకు పూనుకున్నారు. ఇలా జిల్లాలో రికార్డుల పేరుతో రూ.81 లక్షల మేర వసూళ్లకు పాల్పడ్డారు. జిల్లాలో పెరటికోళ్ల పంపిణీ పథకాన్ని మూడు నెలల క్రితం అమలు చేశారు. ఇందుకోసం మండలాల్లోని సభ్యులకు అవసరం ఉన్నా.. లేకపోయినా కోళ్ల యూనిట్లను ▶ 2లో

వేడెక్కుతున్న దర్శి రాజకీయం

- చంద్రబాబుతో బాదం మాధవరెడ్డి భేటీ
- దర్శిలో వేగం పెంచిన మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి
- మండల కమిటీలు మార్పులకు సన్నాహాల్లో నిమగ్నం
- అధిష్టానంపై ఆశతో సిట్టింగ్ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి (ఫైల్)

చంద్రబాబుతో బాదం మాధవరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో దర్శి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నాయి. అక్కడ ప్రధా న పార్టీల తరుపున పోటీ చేసేందుకు ప్రయ త్నాల్లో ఉన్న నేతల సంఖ్య ఎక్కువగా ఉంది. పోటాపోటీగా టిక్కెట్టు కోసం యత్నాల్లో ఉన్నా రు. అయితే ఇక్కడ పాలకపక్షం.. ప్రతిపక్షం నుంచి ఎవరు పోటీలో ఉంటారనే దానిపై అధి ష్టానాలు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌కు సంకే తాలు ఇస్తున్నాయని సమాచారం. ముఖ్య నేతలతోనే అభ్యర్థి ఎవరనే దానిపై ఊహా గానాల రూపంలోనే నియోజకవర్గంలోకి సమా చారం వెళుతోంది.

ఇప్పటివరకూ ఇన్‌ఛార్జి లేక ఖాళీగా ఉన్న తెలుగుదేశం నుంచి పోటీ చేసేందుకు కొందరు నేతలు ముందుకు వచ్చారు. గురు వారం నాడు తెలుగు దేశం అధినేత చంద్ర బాబుతో మౌమిత ఫౌండేషన్ అధినేత బాదం మాదవరెడ్డి భేటీ అయ్యారు. 20 నిమిషాల పాటు చంద్రబాబు ఆయన తో చర్చలు జరిపారు. దర్శి నియోజకవర్గంలో పోటీ చేయాలని మాధవరెడ్డి ప్రయత్నాల్లో ఉన్న సంగతి తెలిసిందే. పోటీకి అవసరమైన విషయాలు మాధవరెడ్డితో చర్చించినట్లు సమాచారం. గతంలో మాధవరెడ్డి దర్శి నియోజకవర్గంలో వైసిపి తరపున టిక్కెట్టు ఆశించి పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. టిక్కెట్టు రానందున ఆయన పార్టీ నుంచి దూరంగా ఉన్నారు. తిరిగి తన వ్యాపార వ్యవహారాల్లో ఉన్నారు. దర్శిలో తెలుగుదేశం నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాల్లో ఉన్నారు. చంద్రబాబు కూడా ఆయన అభ్యర్థిత్వంపై సమాలోచనలు చేస్తున్నారు. ఈయనతో పాటు హర్షిణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ కూడా టిక్కెట్టు ఆశిస్తున్నారు. అధినేత చంద్రబాబు ఇక్కడ ఎవరిని బరిలోకి దించాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగుదేశం పార్టీకి అభ్యర్థి ఎవరనే దానిపై ప్రస్తుతం అక్కడ ఓ స్పష్టత వస్తోంది. ఇక వైసిపి నుంచి జడ్పీ ఛైర్‌పర్సన్ కుటుంబం వేగం పెంచింది. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి టిక్కెట్టుపై పూర్తి ధీమాతోనే ముందుకు సాగుతున్నారు. నియో జకవర్గంలో తన గ్రూపును సమీకరించి సమా వేశాలు, వ్యూహాత్మక భేటీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఉంటే ఎక్కువ రోజులు ఆయన దర్శి నియోజకవర్గంలోనే ఉంటున్నారు. టిక్కెట్టు ఎవరికనే దానిపైనా అక్కడ పార్టీ క్యాడర్‌లో స్పష్టత వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి వరకూ అధికారికంగా ప్రకటింకపోయినా అధిష్టానం బూచేపల్లికే ఖరారు ▶ 2లో

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

20 రోజులుగా పొదిలి పట్టణంలో మంచినీటి ఎద్దడి

8లో ▲

రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

తప్పుగా నమోదైంది 68 దరఖాస్తులే..

కలెక్టర్ రంజిత్‌బాషా

8లో ▲

వేడెక్కుతున్న దర్శి రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

చేసిందనే చర్చ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. అందుకే ఆయన వేగం పెంచారు. నియోజకవర్గంలో ఏదో తరహా కార్యక్రమాలకు వెళుతున్నారు. పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో జోరుగా ఉంటున్నారు. పార్టీ నేతలు కూడా ఆయన వెంట వెళుతున్నారు. మండల పార్టీ కమిటీల విషయంలోనూ మార్పులు, చేర్పులు చేసుకునేలా జిల్లా ముఖ్యనేత బూచేపల్లికి అవకాశం ఇచ్చినట్లు సమాచారం. ఆయన ఆదేశాలకు అనుగుణంగానే మండల కమిటీల మార్పులపై బూచేపల్లి దృష్టి సారించారని సమాచారం. మండలాల్లో ముఖ్య నేతలతో ఈ పాటికే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంతనాలు సాగిస్తున్నారు. అటు జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కూడా ముఖ్యనేతలతో టిక్కెట్టు మనకే వస్తుందని చెప్పినట్లు సమాచారం. ఈ పరిణామాలు నియోజకవర్గంలో రాజకీయంగా వేడిని పెంచుతున్నాయి. మరోవైపు సిట్టింగు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా టిక్కెట్టుపై ధీమాతోనే ఉన్నారు. సిఎం జగన్ తనకు అనుకూలంగానే నిర్ణయం తీసుకుంటారనే ఆశాభావంతోనే ఉన్నారు. ఆయన కూడా నియోజకవర్గంలో పార్టీ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆయనకు ఇక్కడ పోటీగా బూచేపల్లితో పాటు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు టిక్కెట్టు ఆశించడం సవాలుగా మారింది. ఇక దర్శిలో గెలిచి మంత్రిగా ఐదేళ్లు చేసిన శిద్దా రాఘవరావు కూడా ఇక్కడ నుంచే టిక్కెట్టు ఆశిస్తున్నారు. తన కుమారుడిని రంగంలోకి దించాలనే ఆలోచనలో ఉన్నారు. ఇటీవలే సుధీర్‌కు టిటిడి పాలక మండలి సభ్యుడిగా బాధ్యతలు ఇచ్చారు. ఎవరి వ్యూహాల్లో వారున్నారు. అందరూ అధిష్టానంపైనే ఆశతో ఉన్నారు. ప్రస్తుతం ఈ పరిణామాలు దర్శి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కిస్తున్నాయి.

సిబ్బందితో మాట్లాడుతున్న కనిగిరి డిఎస్‌పి ఆర్.రామరాజు

కొండపి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్‌పి రామరాజు

ప్రజాశక్తి-కొండపి

కొండపి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ఏ సమస్యలు ఉన్న వాటిని తమ దృష్టికి తీసుకొని వస్తే ఎస్‌పి మల్లిఖాగార్గ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిచేందుకు కృషి చేస్తానని కనిగిరి డిఎస్‌పి ఆర్.రామారాజు తెలిపారు. గురువారం నాడు కొండపి సర్కిల్ పరిదిలోని కొండపి పోలీసు స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బంది సమస్యల గురించి తెలుసుకున్నారు. సిబ్బందికి పోలీసు స్టేషన్‌లో క్వాటర్స్, మంచినీటి సమస్యలు, డ్యూటిపరమైన సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కొండపి-2 సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ తేజశ్విని పెట్టిన ఎస్సీఎస్టీ కేసుపై సచివాలయం సిబ్బంది, వాలంటీర్లను ఒక్కొక్కరిని పిలిచి వివరాలు అడిగారు. వారు చెప్పిన వివరాలు తీసుకొని విచారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి సర్కిల్ సిఐ పి.పాండురంగారావు, కొండపి ఎస్ఐ వై.వి రమణయ్య, కొండపి పోలీసు సిబ్బంది ఉన్నారు.

డిఆర్‌డిఎలో వసూళ్ల పర్వం!

(మొదటిపేజీ తరువాయి)

అంటగట్టారు. జిల్లాలో ప్రతి మండలానికి 100 యూనిట్లు టార్గెట్ ఇచ్చారు. కోళ్ళ కొనుగోళ్ల కోసం చిత్తూరుకు చెందిన వ్యక్తిని మధ్యవర్తిగా పెట్టి మండలాల్లో ఉన్న ఎపియంల ద్వారా మండ లానికి 100 యూనిట్ల కోళ్లను కొనుగోలు చేయించారు. ఇందుకు సదరు ఎపియంలకు కూడా మధ్యవర్తి ద్వారా రూ.10 వేల వరకు ఇప్పించారు. పెరటి కోళ్ళ కొనుగోళ్లలో సెర్ప్ అధికారికి ఇవ్వాలంటూ మండలం నుంచి రూ.20 వేలు చొప్పున రూ.5 లక్షలు వసూలు చేశారు. అసలు సదరు కోళ్ల యూనిట్లు పంపిణీ జరిగిందో లేక రికార్డుల్లో చూపారో తెలియదు గానీ ఎక్కడా కూడా డిఆర్‌డిఎ వారు ఇచ్చిన కోళ్ళ యూనిట్లు కనిపించని పరిస్థితి ఉంది.

జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న మహిళా గ్రూపు సభ్యులు కూరగాయలు పెంచుకునే కార్యక్రమానికి జిల్లా డిఆర్‌డిఎ వారు శ్రీకారం చుట్టారు. మండలానికి 3 వేల కూరగాయల యూనిట్లు లక్ష్యంగా నిర్ణయించారు. రూ.25 వరకు ధర ఉండే ఒక్కొక్క కూరగాయల ప్యాకెట్ ధరను రూ.65గా నిర్ణయించారు. కమ్యూనిటి కోఆర్డినేటర్లు, గ్రామ సంఘ సహాయకుల ద్వారా వీటి విక్రయానికి పూనుకున్నారు. అవసరం ఉన్నా, లేకపోయినా కూరగాయల ప్యాకెట్‌ను కొనాల్సిందే అన్నారు. తద్వారా ఒక్కొక్క ప్యాకెట్ మీద రూ.40 అదనంగా వసూలు చేసి.. జిల్లాలోని 25 మండలాల నుంచి రూ.30 లక్షల మేర నగదు వసూళ్లకు సిద్ధపడ్డారు.

జిల్లాలో గొర్రెల కొనుగోలు పథకం ద్వారా కూడా మండలానికి 100 యూనిట్లు కేటాయించడం జరిగింది. ఒక్కొక్క యూనిట్ ఖరీదు రూ.75 వేలు. సాధారణంగా గొర్రెల కొనుగోలులో వాటి బరువును బట్టి గొర్రె ధర నిర్ణయిస్తారు. మార్కెట్‌లో కిలో ధర రూ.410 ఉండగా కిలో రూ.510 ధరపై కొనుగోలు చేస్తున్నారు. గొర్రెల కొనుగోలుకు కూడా ఒక మధ్యవర్తిని పెట్టి అతని ద్వారానే కొనుగోలుకు ఆదేశాలిచ్చారు. ఇలా గొర్రెల యూనిట్ల ద్వారా రూ.4 లక్షల వసూళ్ళకు శ్రీకారం చుట్టారు.

జిల్లా డిఆర్‌డిఎ ద్వారా స్వయం ఉపాధి కోసం పలు రకాల పథకాల ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఇవి కూడా మండలానికి 150 యూనిట్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టారు. రుణం పొందాలంటే ముందుగా ప్రాజెక్టు రిపోర్టు తయారుచెయ్యాలి. ఇందుకోసం జిల్లా కేంద్రంలో ఒకరిని నియమించారు. జిల్లాలో ఎవరు డిఆర్‌డిఎ ద్వారా రుణం పొందాలన్నా సదరు సిఎ వద్దనే ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయించుకోవాలి. ఈ రిపోర్టు తయారీ కోసం రూ.2 వేలు చెల్లించుకోవాలి. మండలాల్లో ఉన్న ఎపియంలు, డిఆర్‌డిఎ సిబ్బంది ద్వారా వసూళ్ళ పర్వానికి పూనుకున్నారు. డిఆర్‌డిఎ ద్వారా ఎవరు రుణం పొందాలన్నా, సదరు యూనిట్ గ్రౌండింగ్ జరగాలన్నా మధ్యవర్తులుగా ఉన్నవారి ద్వారానే వెళ్లాలి.

వారే కొటేషన్లు ఇవ్వడం, యూనిట్ కొనుగోలు చెయ్యడం చేస్తారు. ఏ తరహా యూనిట్లు అయినా సరే సదరు అధికారి చెప్పిన చోట మాత్రమే కొనుగోలు చేయాలి. జిల్లాలో ఇలా యూనిట్ల ప్రాజెక్టు రిపోర్టు, కొటేషన్ల తయారీ పేరుతో కోటి రూపాయల వసూళ్ళకు తెరలేపారు. వీటితో పాటు జిల్లాలో ఉన్న మండల సమాఖ్యలకు అవసరం లేకపోయినా రూ.లక్షా 10 వేలు పెట్టి కంప్యూటర్ల కొనుగోలుకు సిద్దపడ్డారు. సాధారణంగా ఎక్కడ అయినా వస్తువులను ఎక్కువగా కొనుగోలు చేస్తే హెూల్‌సేల్ ధర వల్ల యూనిట్లు తక్కువ ధరకు దొరుకుతాయి.

కానీ జిల్లా డిఆర్‌డిఎలో కమీషన్లు, అదనపు సంపాదనే ధ్యేయంగా ఉన్నందున ప్రతి యూనిట్ ధర ఎక్కువగా ఉంటుంది. ఎక్కడయినా తక్కువ ధరలో లభిస్తున్నా లబ్ధిదారులు అక్కడ కొనడానికి వీలు లేకుండా పోతోంది. లబ్ధిదారులు అడగకపోయినా, సదరు యూనిట్ల వలన లబ్ధిదారులకు జరిగే మేలు లేకపోయినా, అవససరం లేకపోయినా కోళ్ళు, గొర్రెలు, కూరగాయల విత్తనాలు లాంటి యూనిట్లు బలవంతంగా అంటగట్టడం సాధారణమైపోయింది.

ఉత్సాహంగా కాంగ్రెస్ సంఘీభావ యాత్ర

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర గురువారం నాటికి సంవత్సరం అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావ యాత్ర ఉత్సాహంగా సాగింది. జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎపిపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం భవనం నుంచి ప్రారంభమైన సంఘీభావ యాత్ర అద్దంకి బస్టాండ్, ఆర్టీసి బస్టాండ్ ,కర్నూలు రోడ్ బైపాస్ కూడలి వరకు సాగింది. కార్యక్రమానికి సమన్వయకర్తగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం హాజరయ్యారు ఈ సందర్భంగా ఈదా సుధాకర్‌రెడ్డి, శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ రాహుల్ గాంధీతోనే దేశం, రాష్ట్రం అభివద్ధి చెందుతుందని, గత 9 సంవత్సరాలుగా బిజెపి, ప్రధాని నరేంద్రమోడీ దేశాన్ని మత, కుల, ప్రాంత ప్రాతిపదికన విభజించి ప్రజల మధ్య విద్వేషాన్ని పెంచి పోషించి ఘర్షణలు సష్టించి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. వీరి నుంచి ప్రజలను దేశాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జోడో యాత్రను చేశారన్నారు. దీంతో ప్రజల మధ్య స్నేహాన్ని, ప్రేమను, ఐక్యమత్యాన్ని పెంపొందించి దేశ అభివృద్ధికి కోసం 4081 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధులు షేక్ సైదా, శ్రీపతి సతీష్, పుట్లూరి కొండారెడ్డి మెడబలిమి వెంకటేశ్వరరావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జునరావు, రాష్ట్ర నాయకులు మన్నం ప్రసన్నరాజు, కొప్పోలు సుబ్బారావు, రసూల్, ఆదినారాయణరెడ్డి, ఉంగరాల శ్రీను, తెలగలపూడి బుజ్జి, ఎస్‌కె మస్తాన్ ,సయ్యద్ జావేద్ అన్వర్, రైతు నాయకులు గాలి వెంకటరామిరెడ్డి ,దేవరపల్లి సుబ్బారెడ్డి, సుదర్శి రవి, మోషే, కాశయ్య ,బాలకషారెడ్డి, పిల్లి వెంకటేశ్వరరెడ్డి, కదిరి భవాని, మస్తాన్, పీరా, సామ్యూల్, జాకోబ్, గౌస్, రెహానా బాను పాల్గొన్నారు .

సంఘీభావ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నేడు ఒంగోలులో ప్రత్యేక స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి బుధ, శుక్రవారాల్లో ప్రతి మండలంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఈ నెల ఎనిమిదిన ఒంగోలు మండలానికి సంబంధించి ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మురళి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని స్పందన భవనంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో జిల్లా అధికారుందరూ పాల్గొంటారని తెలిపారు. ఒంగోలు మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

PASSPORT LOST

Passport was lost in Santhanuthala Padu during visiting to the Sub Registrar Office, S.N.Padu. Passport bearing number is **M 6010860** issued on the name of **CHALUVADI VENKATA NAGARAJA** Resident of H.No.7--64, Nava Bharath Buildings, Kurnool Road, Ongole, Prakasam District. If any one find it, please inform at the following mobile number immediately - **83099 79552.**

దస్తావేజులు పోయినవి

ప్రకాశం జిల్లా కనిగిరి నివాసి ఎస్ కొండలరావు తండ్రి నరసింహారావు అనబడే నాకు సంబంధించి కనిగిరి పరిధిలో గల ఆస్తికి సంబంధించి లింకు దస్తావేజులు అయిన దస్తావేజు నెంబర్ 3530/2007 కనిగిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడినది. ఈ దస్తావేజు పోయినవి. కావున దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు ...

ఎస్ కొండలరావు
తండ్రి నరసింహారావు,
పెరుమాళ్ళ వారివీధి, కనిగిరి,
ప్రకాశం జిల్లా,
సెల్ నెంబర్ : **7598606006**

పొసెసన్ సర్టిఫికెట్ పోయినది

పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామమునకు చెందిన దంతులూరి మురళీమోహన్ బాబు కు చెందిన ఉలవపాడు మండల తహశీల్దార్ ఆఫీసు ద్వారా జారీ చేయబడిన పొసెసన్ సర్టిఫికెట్ నెంబరు: Ld/S/22/2009 తేది. 18-12-2010. సింగరాయకొండ లోని స్టేషన్‌రోడ్ ఎదురు ట్రంక్‌రోడ్డులో ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను. తగిన పారితోషకం ఇవ్వబడును.

దంతులూరి మురళీమోహన్ బాబు
మల్లెతోట, 1వ లైన్
కనుమళ్ళ రోడ్డు - ఈదిగమిట్ట
సింగరాయకొండ - ప్రకాశం జిల్లా
సెల్ : **98488 18006**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 19 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Battula Mrudula** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-5. **Devathoti Bollaiah,** S/o **Yakobu,** Occ: Police Constable-383, Santhanuthala padu, D.C.R.B. Ongole, Prakasam District, resident at D.No.8-46, Santharavuru Posts Village, Chinnaganjam Mandal-523135, Prakasam District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జలదంకి సురేష్ బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 01 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Zadda Ravindra Kumar** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Zadda Ravindra Kumar,** S/o **Nagabhushanam,** Occ: Office Sub Ordinate, R & B Division, Markapuram, Resident of D.No. 4-15, Indira Nagar, Dornalla, Prakasam District.
Opp-3. **Shaik Basher,** S/o **Moulali,** Occ: Police Constabale, Komarol PS. Resident of D.No. 1-108, Chukkayapeta, Epuru Palem, Prakasam District.
Opp-4. **Katti Sekhar,** S/o **Lazar,** Occ: Office Sub Ordinate, R & B Sub-Division, Markapuram, Resident of D.No.3-59, Harijana Palem, Dornalla, Prakasam District.
Opp-5. **Sidda Bhavani,** W/o **Srinivasulu,** Occ: Office Sub Ordinate, R & B Sub-Division, Markapuram, Resident of D.No.7-691, Shippary Bazar Upstair, 7th Ward, Markapuram, Prakasam District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జలదంకి సురేష్ బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రజాశక్తి
శుక్రవారం 8 సెప్టెంబరు 2023

రహమత్‌ను సత్కరిస్తున్న దృశ్యం

రహమత్‌కు ప్రశంసల వెల్లువ

ప్రజాశక్తి కంభం రూరల్

బహత్తర బాధ్యతలే గురువుకు గుర్తింపునిస్తాయని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శిరీష పేర్కొన్నారు. స్థానిక పార్కు వీధిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న షేక్. రహమత్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రసూల్‌బేగ్ మాట్లాడుతూ విలువలు, విశ్వసనీయతకు కట్టుబడే ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారనీ, సమయస్ఫూర్తి, సద్భావనలు ఉపాధ్యాయులకు వన్నెతెస్తాయని అన్నారు. బహుముఖ ప్రజ్ఞ కలిగిన గురువును గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించడం అభినందనీయమంటూ ప్రశంసించారు. ఆనంతరం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు వారి వారి స్వీయ అనుభవాలను వివరిస్తూ ఉపాధ్యాయుడు రహమత్ బోధనా తీరును, విద్యార్థుల పట్ల వారి వైఖరిని గుర్తు చేసి ప్రశంసల జల్లు కురిపించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్తమ గురువును, శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించి గురు దక్షిణగా చిరు కానుకలను అందించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ. మురళీమోహన్, ఉపాధ్యాయులు కాశింబాషా,అమినాభి,లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

స్టాక్‌ను పరిశీలిస్తున్న ఎఒ భాస్కర్ రెడ్డి

రైతులకు అందుబాటులో ఎరువులు

ఎఒ భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు రైతులు పంటలు వేయుటకు సిద్ధంగా ఉన్నారని, కావలసిన ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయని గిద్దలూరు మండల వ్యవసాయాధికారి వై భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని క్రిష్ణంశెట్టిపల్లి, చట్టిరెడ్డిపల్లి రైతుభరోసా కేంద్రాలను, ఎరువుల గోడౌన్‌లను ఏఒ తనిఖీ చేశారు. మండలంలోని రైతుభరోసా కేంద్రాలకు 320మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చాయని, 116 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకం కాగా ప్రస్తుతం 204 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నాయన్నారు. రైతులకు కావలసిన యూరియ, డిఎపి, కాంప్లెక్స్, పోటాష్ ఎరువులు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 8250 ఎకరాలు సాగు చేయగా 6280 ఎకరాలు ఈ పంట నమోదు చేయడం జరిగిందని, ఇంకా ఇప్పటి పంట నమోదు చేసుకోని రైతులు ఈ నెల 15వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.

విఒఎల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలో విఒఎలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య డిమాండ్ చేశారు. గురువారం వెలిగండ్లలో విఒఎల మండల కమిటీ సమావేశం టి.సప్న అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో మాలకొండయ్య మాట్లాడుతూ విఒఎల కాల పరిమితి సర్క్యులర్ తీసుకొచ్చి వచ్చే రూ.10వేలులో కోత కోయటం, తొలగించటం జరుగుతుందన్నారు. తొలగించిన వారిని వెంటనే టీసుకోవాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, లోకో యాప్ వర్క్ కోసం ఫైవ్ జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. 15 సంఘాలు ఉన్నవారికి పూర్తి వేతనాలు చెల్లించాలని, ఉపాధి కోల్పోయిన వారికినష్టపరిహారం ఇవ్వాలని, వయసు, లింగము, చదువుతో సంబంధం లేకుండా తొలగింపులు ఆపాలన్నారు. పై సమస్య మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాకర్ల నాగేశ్వరి, మహాలక్షమ్మ, లుదియా, లక్ష్మి, మాచర్ల నాగలక్ష్మి, మండల సీఐటి యునాయకులు పగడాల చెక్రిరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య

సమస్య తీరదు... గొడవలు ఆగవు...

టంగుటూరు రోడ్డులో యూనియన్ బ్యాంకు వద్ద ఏర్పడిన ట్రాఫిక్

> ట్రాఫిక్ సమస్యతో నిలిచిపోతున్న వాహనాలు
> వివాదాలకు కేంద్రమవుతున్న రోడ్డు

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో రద్దీగా ఉన్నటువంటి ప్రాంతాలైన టంగుటూరు రోడ్డులో యూనియన్ బ్యాంకు వద్ద, గాంధీబొమ్మ సెంటరుతో పాటు జెండా చెట్టు సెంటరు నుంచి ఆర్టీసి బస్టాండు వరకు ఉన్న ప్రాంతం ఒకటి. జెండా చెట్టు ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల క్రితం ముస్లింలకు సంబందించినటువంటి జెండాలు పెట్టుకునేందుకు ఒక చెట్టును ఏర్పాటు చేసి చుట్టు ప్రహరీ నిర్మించి అరుగులు ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఆ ప్రాంతంలో ప్రయాణికుల కాస్త సేద తీర్చుకోవడం జరుగుతుండేది. కాల క్రమేణ ఆ ప్రాంతంలో రకరకాల వ్యక్తులు వ్యాపారం పేరుతో తోపుడు బండ్లను పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు. వ్యాపారం కొనసాగిస్తున్న వ్యక్తుల మద్య సమన్వయం లేకపోవడంతో నిత్యం గొడవలు జరగడం ఆ ఘర్షణలు కొట్లాటలకు దారి తీస్తుంది. జాళ్లపాలెం రోడ్డు నుంచి బారీ వాహనాలు జెండా చెట్టు వద్ద మలుపు తిరగాలంటే తోపుడు బండ్లు అడ్డంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అంటున్నారు. రోడ్లపై ఆక్రమించి బండ్లు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు బండ్లు పక్కకు తీయకపోవడంతో గంటల తరబడి ట్రాపిక్ నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అదే విదంగా గాందీ బొమ్మ సెంటర్ నందు మలుపు ఉండడంతో అక్కడ కూడా సమస్యగానే ఉంది. మలుపు దగ్గర దుకాణాలు ఉండడంతో వాహనాలు అక్కడ పెట్టడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అదే విధంగా మద్దులూరు రోడ్డులో కూడా ఇదే సమస్య. టంగుటూరు రోడ్డులో యూనియన్ బ్యాంకు వద్ద నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు దుకాణాల ముందు ద్విక్రవాహనాలు నిలిపి కొనుగోలు చేయడానికి వెళ్లడంతో ట్రాపిక్ సమస్యతో సమయానికి గమ్యం చేరుకోలేకపోతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జెండా చెట్టు ప్రాంతం, గాందీబొమ్మ సెంటర్‌లో, మద్దులూరు రోడ్లులో గొడవలకు కారణమవుతున్న అనదికారికంగా ఉన్న తోపుడుబండ్ల వ్యాపారులకు వేరే ప్రాంతాన్ని సూచించి ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ఉత్సవాలు

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టులోని వగ్గంపల్లి సెక్టార్‌లోనే వాగ్గంపల్లి అంగనవాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అంగన్వాడి సూపర్‌వైజర్ ఎంవిఎస్ పార్వతి అధ్యక్షత వహించారు. ఈ మహోత్సవాలు సెప్టెంబరు 30వ తేదీ వరకు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్న గుడ్లు, పాలు, వైయస్సార్ కిట్లలోని రాగిపిండి, బెల్లం, ఖర్జురాలు, వేరుశనగ చిక్కిళ్ళు తదితర వాటిల్లో లభ్యమయ్యే సూక్ష్మ పోషకాలు స్థూల పోషకాలను గురించి, వాటిని తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి వివరించారు. వీటిని తల్లులు బాలింతలు, పిల్లలు తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుందని, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, బరువు తక్కువ పిల్లలు ఉండరని అన్నారు. చిరుధాన్యాలను వాటితో తయారయ్యే పదార్థాలను, ప్రభుత్వం అందించే వైఎస్ఆర్ పోషణ కిట్లను, గుడ్లు, పాలను కేంద్రంలో ప్రదర్శించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలందరినీ పాఠశాలకు పంపాలని వీరికి ఆహారంతో పాటు, ప్రీ ప్రైమరీ విద్యను బోధిస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ సుబ్బయ్య గారు, ఎమ్మెస్ కే విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు జయశ్రీ ,లక్ష్మి, కళ్యాణి, ఈశ్వరమ్మ, రామాంజమ్మ ,ఆయాలు, గ్రామంలోని తల్లులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజరు పార్వతి

ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని యంపిపిఎస్ మిట్టపాలెం ఉపాధ్యాయులు ముప్పరాజు వీరయ్య, జడ్‌పి హెచ్‌స్కూల్ ముప్పవరం తెలుగు ఉపాధ్యాయులు గవిని శివశంకనర్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. వారిని గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒలు కె.సురేఖ, పి.రామారావు అభినందించారు.

అభినందనలు తెలుపుతున్న ఎంఇఒలు

నాడు-నేడు పనుల పరిశీలన

సిఎస్ పురంరూరల్ : ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న నాడు- నేడు పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు గురువారం పరిశీలించారు. మండల పరిధిలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.60 లక్షలు, చెన్నపునాయునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.22 లక్షలు, డిజి పేట సిపి, కొండ బోయినపల్లి ప్రాథమిక పాఠశాలలో రూ.12 లక్షలతో చేపట్టిన నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎ ఎఇ ప్రకాష్, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు హనుమంతరావు, లక్ష్మి, మూడి రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి లోన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన కథనం మండల పరిధిలోని జమ్మనపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. జమునపల్లి గ్రామా బీసీ కాలనీకి చెందిన మల్లికార్జున్ (28) వత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయం చూసుకొని ఇంట్లోనే వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసుకోవసరికి మల్లికార్జున్ వేలాడుతున్నడంతో స్థానికుల సహాయంతో కిందికి దించే పరీక్షించగా అప్పటికే మతి చెందాడు. ఘటన గురించి సమాచారం అందుకున్న మార్కాపురం గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మల్లికార్జున మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈమెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు.

దొంగతనం కేసులో వివరాలు వెల్లడిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్

దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనం కేసును పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన ఛేదించారు. నిందితులను పర్చూరు పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను పర్చూరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్‌సి ప్రసాద్ వివరించారు. పర్చూరు గ్రామంలోని వాటర్ ప్లాంట్ బజారులో నివాసం ఉండే జాగర్లమూడి లక్ష్మీనారాయణ, అతని భార్య ఇద్దరు కలిసి వ్యవసాయ కూలీ పనులకు గత నెల 29వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. రాత్రి 7 గంటల 45 నిమిషాలకి ఇంటికి వచ్చేసరికి ప్రహరీ గేటుకు వేసిన తాళం, ఇంటి తలుపులకు వేసిన తాళాలు తీసి ఉన్నాయి. ఇంట్లో వస్తువులను పరిశీలించారు. కబోర్డులో ఉంచిన 8 సవర్ల బంగారపు వస్తువులు దొంగతనం జరిగినట్లు నిర్ధారించుకున్నారు. దీంతో పర్చూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయి చెన్నుబొట్ల అగ్రహారం గ్రామానికి చెందిన మల్లాది ఈశ్వర్ కుమార్‌ను తిమ్మరాజుపాలెం బస్టాండ్ వద్ద అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 8 సవర్ల బంగారాన్ని స్వాధీనపరచుకొని, నిందితుడిని పర్చూరు న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు ఎస్ఐ ప్రసాద్ వివరించారు. నేరం జరిగిన వారంలోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినందుకు బాపట్ల డిఎస్‌పి వెంకటేశ్వర్లు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

బైకులు ఢీకొని వ్యక్తికి గాయాలు

పర్చూరు : ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని వ్యక్తి తీవ్రగాయాలపాలైన సంఘటన పర్చూరు మండలంలోని తిమ్మరాజుపాలెం వద్ద గురువారం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు యద్దనపూడి మండలం రేపల్లెకు చెందిన ఎం ముత్యాలు పౌల్ట్రీ యనమదల ఫారంలో పని చేస్తున్నాడు. కృష్టాష్టమి సందర్భంగా రేపల్లెకు కుటుంబంతో కలిసి బైకుపై వెళ్తున్న క్రమంలో పర్చూరు నుంచి చిలకలూరిపేటకు ముగ్గురు యువకులు బైకును అతి వేగంగా నడుపుతూ ముత్యాలు బైకును ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ముత్యాలు కాలు విరిగింది. భార్య, కుమారుడికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో పర్చూరు వైద్యశాలకు తరలించారు.

ఓట్ల తొలగింపుపై కలెక్టర్ విచారణ

ప్రజాశక్తి-పంగులూరు

మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల తొలగింపులపై, బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గురువారం కొండమూరు గ్రామంలో ఇంటింటికి స్వయంగా వెళ్లి విచారించారు. సంపంగెల యేసు మీ కుటుంబ సభ్యుడేనా? ఉన్నాడా? లేడా? లేకపోతే ఎప్పుడు మరణించాడు? అని సంపంగెల యేసు కుటుంబ సభ్యులను కలెక్టర్ విచారించారు. ఇదేవిధంగా కొండమూరు దళిత కాలనీలో కొన్ని కుటుంబాల వద్దకు వెళ్లి ఆ కుటుంబాల్లో మరణించిన ఓటర్ల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ ఓటర్ల తొలగింపులపై వచ్చిన అర్జీల గురించి పారదర్శకంగా విచారించాలని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఉన్నతాధికారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు తొలగింపులపై ఓటర్ల విచారణ సంతృప్తికరంగా ఉందని అన్నారు. గ్రామాల్లో మరణించిన ఓటర్లు ఎప్పుడు మరణించారు. వారికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయనే విషయాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెన్షన్లు సకాలంలో అందుతున్నాయా, లేదా అని వృద్ధులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పంట సాగు కార్డులు ఉన్నవారికి వ్యవసాయ పంట రుణాలు వస్తున్నాయా, లేదా అనే విషయాలు కూడా రైతులను అడిగారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఉమాదేవి, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, పంగులూరు మండల తహశీల్దారు పద్మావతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొండమూరు గ్రామంలో చనిపోయిన ఓటర్ల వివరాల గురించి క్షేత్రస్థాయిలో విచారిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

పెన్సిల్ స్కెచింగ్ పోటీలు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం పెన్సిల్ స్కెచింగ్‌పై పోటీలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. టీచర్స్ లైట్ ది వే అండ్ ఇంజినీర్స్ బిల్డ్ ది ఫాత్ అంశంపై విద్యార్థులకు పెన్సిల్ స్కెచింగ్‌పై పోటీ నిర్వహించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాల రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు పెన్సిల్ స్కెచింగ్ ద్వారా సాంకేతిక అంశాలను సామాన్య మానవునికి సులువుగా అర్థమయ్యే రీతిలో వివరించవచ్చునని అన్నారు. ఈ పెన్సిల్ స్కెచింగ్ పోటీలో 115 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పెన్సిల్ స్కెచింగ్ పోటీలకు జి ప్రసూన కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దక్షిణ కొరియా డైరీలతో ఐలవరం విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) దక్షిణ కొరియా ఆంగ్ల ఉపాధ్యాయుడు ఫెలెక్స్

ఐలవరం విద్యార్థులకు దక్షిణ కొరియా డైరీలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు దక్షిణ కొరియా నుంచి డైరీలు లభించాయి. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు పచ్చారు హరికృష్ణ స్కైప్ ద్వారా ప్రపంచంలోని పలు దేశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో అనునిత్యం సంభాషణ నిర్వహిస్తూ ఉంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం దక్షిణ కొరియాకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు ఫెలెక్స్‌తో హరికృష్ణ జరిపిన సంభాషణల ఫలితంగా ఇక్కడ విద్యార్థులకు అవసరమైన ఆంగ్ల భాష డైరీలను పంపినట్లు పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహన్‌రావు తెలిపారు. సుమారు 40 మంది విద్యార్థులకు ఈ డైరీలు అందజేసినట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. ఇందుకు తోడ్పాటును అందించిన హరికృష్ణను హెచ్‌ఎం అభినందించారు. డైరీలు పంపించిన ఫెలెక్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



పద్మజకు అవార్డు అందజేస్తున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయంలో పద్మజకు బహుమతి

ప్రజాశక్తి-యద్దనపూడి: బాపట్ల జిల్లా యద్దనపూడి మండలంలోని చిమటావారిపాలెం గ్రామానికి చెందిన మహిళా రైతు గనిపిశెట్టి పద్మజ జాతీయ స్థాయి జైవిక్ అవార్డు గురువారం అందుకున్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రజలకు ఆరోగ్యవంతంగా ఉండే విధంగా సాంప్రదాయక వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆమె గురువారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని గ్రేటర్ నోయిడాలో జరిగిన జాతీయ స్థాయి అవార్డుల కార్యక్రమంలో మూడో బహుమతి కింద రూ.20,000, దీనితోపాటు జాతీయ స్థాయిలో జైవిక్ అవార్డు అందుకున్నారు. ప్రకృతి సేద్యంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ అనే సంస్థ సౌత్ జోన్ కింద పద్మజను ఈ జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశ్రాంత కలెక్టర్ విజయ కుమార్‌తోపాటు సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ సంస్థ ప్రజానిధులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడిని అభినందిస్తున్న ఉమ్మారెడ్డి

రాష్ట్ర స్థాయి పోటీలకు జంగం సిద్ధార్థ్ ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఆగస్ట్ 31న జిల్లా అథ్లెటిక్ మీట్ జరిగింది. ఈ మీట్‌కు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో బాపట్ల జిల్లా కొండుభొట్లపాలెం గ్రామానికి చెందిన జంగం సిద్ధార్థ పాల్గొని అండర్-20 విభాగంలో జావలిన్‌త్రో, షాట్‌పుట్ క్రీడాంశాల్లో మొదటి స్థానంలో నిలిచి ఈ నెల 21వ తేదీన ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు జంగం సిద్ధార్థను కలిసి ఆశీస్సులు అందించారు. ఉమ్మారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి ఇంకా మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామారావు, పల్లప్రోలు శంకర్, మామిడాల ఆదిశేషు, పెద్ది హరిబాబు పర్వతిరెడ్డి శ్రీనివాసరావు, ఉమ్మారెడ్డి రామాంజనేయులు పాల్గొన్నారు.

పీజీ విద్యార్థులకు 'దీవెన' అందించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రైవేటు కళాశాలలో చదివే పీజీ విద్యార్థులకు కూడా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా విద్యాదీవెన, వసతి దీవెనలను అమలు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం భట్టిప్రోలుకు విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలో విద్యా వసతి దీవెనలు లేకపోవడంతో అనేకమంది పేద విద్యార్థులు డిగ్రీ విద్యతోనే చదువును మానుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించడంతో ప్రభుత్వ కళాశాలలు అందుబాటులో లేని ప్రాంతాలలో ఫీజులు చెల్లించి ప్రైవేటు కళాశాలలో చదవలేని విద్యార్థులకు ఈ పథకం దూరమవుతుందన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి ఎంబీఏ ఎంసీఏ కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఉన్నత విద్యా మండలి ప్రకటించిందని, జీవో నెంబర్ 77 ప్రకారం ప్రైవేట్ కళాశాలలకు ఈ పథకాలు అమలులో లేనందున తక్షణం 77 జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ జీవో వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. స్పందించిన మంత్రి నాగార్జున మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన అమలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మంత్రి నాగార్జునకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పి మనోజ్ తదితరులు

పంటకాల్వలకు మరమ్మతులు చేపట్టాలి: సీపీఎం

ప్రజాశక్తి-రేపల్లె

ఇరిగిషన్ పంట కాల్వలకు, డ్రైన్స్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డెల్టా ప్రాంతంలో రేపల్లె నియోజవర్గంలో డ్రైన్లకు సరైన సమయంలో మరమ్మతులు చేయకపోవడం వల్ల దిగువ భూములకు పారుదల లేకపోవటంతో గుర్రపు డెక్క, తూటికాడతో నిండి పోయాయన్నారు. అధిక వర్షాలు వచ్చినపుడు డ్రైన్లు పారుదల లేక పంటలు మునిగిపోతున్నాయి. ఈ సమస్యలతో రైతులు సతమతమవుతున్నారు. ఈ కాలంలో ఇరిగిషన్ డిపార్ట్‌మెంట్ వారు పట్టించుకోకపోవటంతో నిజాంపట్నం మండలం అడవులదీవి రైతులు నేరుగా కాలువలో దిగి తూటికాడ, గుర్రపుడెక్క తొలగిస్తున్నారు. అసలు మొత్తంగా వేసవికాలంలో ఒక ప్రణాళిక ప్రకారం మొదటి విడత మందు కొట్టడం, రెండు, మూడో విడత మనుషుల ద్వారా డ్రైనేజీల్లో ఉన్న గుర్రపుడెక్క, తూటికాడ తొలగించటానికి, ఎక్కడ ఎంత బడ్జెట్ అవసరమో అంత బడ్జెట్ కేటాయించి కాంట్రాక్టర్ ద్వారా చేయించే వాళ్ళు, కానీ ఇప్పుడు అంత బడ్జెట్ ప్రభుత్వం విడుదల చేయటంలేదు. ఉన్నదాన్నే అన్నిచోట్ల పంపిణీ చేయాలని, దానివల్ల తక్కువ బడ్జెట్ కేటాయించడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. ఒకవేళ కాంట్రాక్టర్లు ముందుకు వచ్చినా తూతూమంత్రంగా చేయటంతో రైతులు తమ పంటలను, కాపాడుకోవడానికి నానా కష్టాలుపడుతూ ఆందోళన చెందుతున్నారు. కావున ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, అధికారులు రేపల్లె లాంటి చివరి భూములకు నీళ్ల అందించటం, డ్రైనేజీల పారుదల ఉండేలాగా చేయడం కోసం మరమ్మతుల కోసం అదనపు బడ్జెట్ కేటాయించాలని మణిలాల్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నేతలు కే ఆశీర్వాదం, కె గోపీ, కే రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు మణిలాల్

ఉదయనిధికి పాలాభిషేకం

ప్రజాశక్తి-అద్దంకి

ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు, ప్రముఖ సినిమా హీరో, ఉదయనిధి స్టాలిన్ వాఖ్యలను సమర్ధిస్తూ గురువారం ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో అద్దంకిలో పాలాభిషేకం నిర్వహించారు. ఐక్య వేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు మాట్లాడుతూ సాటి మనిషిని పశువు కంటే హీనంగా చూసే సనాతన ధర్మం తమకు అవసరం లేదని, భారత రాజ్యాంగాన్ని మాత్రమే అనుసరిస్తామని అన్నారు. ఈ ఆధునిక యుగంలో కూడా ఇంకా మూఢ విశ్వాసాలు ఉన్నాయని, వాటిని తొలగించాలని ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుగా తీసుకొని, కొన్ని పార్టీలు మరణహెూమానికి తెరతీసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అనంతరం అద్దంకి బంగ్లా రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉదయనిధి స్టాలిన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పలువురు దళిత సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రధాన కార్యాదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, బిఎస్‌పి కన్వీనర్ మందా జోసఫ్, జె పంగులూరు మండల విద్యా శాఖాధికారి గోగుల వీరాంజనేయులు, తెలుగు ఉపాధ్యాయులు వంగేవరపు రమేష్, జ్యోతి డేవిడ్, బత్తుల చందు, బండారు చంటిబాబు, మంచు హనుమంతరావు, బుజ్జి కొమ్మాలపాటి తదితరులు పాల్గొన్నారు.



స్టాలిన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

టిడిపిని చేరువ చేయడమే లక్ష్యం: నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం బాపట్ల పట్టణం 1వ వార్డు బేతని కాలనీ ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరించారు. మహిళలకు చీర, సంచి, ప్రచార కరపత్రాన్ని అందజేశారు. ప్రజా వేదిక నిర్వహించి కాలనీ వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలు అందించి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా వేగేశన ఫౌండేషన్ ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ బాపట్ల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాబోయే ఎన్నికల్లో పోటీలో ఉంటానని తెలిపారు. తమను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, సోముల ప్రసాద్, కావూరి శ్రీనివాసరెడ్డి, ఫరీద్ మస్తాన్, మందపాటి ఆంద్రేయ, బొడ్డు గోవిందు, కాలింత దిలీప్, పరిశా రమేష్ గౌడ, కొల్లూరి వెంకట్రావు, మహిళా నాయకులు పల్లం సరోజిని, సుజాత, రాణి, వేమవరపు సుజాత, రుక్మిణి, నవనీతం, రమాదేవి, రజనీ, మరియమ్మ, లక్ష్మి, కుమారి పాల్గొన్నారు.



మహిళకు చీర అందిస్తున్న నరేంద్రవర్మ

'గుండ్లకమ్మ' గేట్లకు మరమ్మతులు చేపట్టాలి

ప్రాజెక్టు డిఇఎస్‌ఇకి రైతు సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపట్టి నీటిని నిల్వచేసి సాగునీరు అందించాలని కోరుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్ గంగాధర్ రెడ్డికి రైతు కౌలు సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా నాయకులు జె.జయంతి బాబు మాట్లాడుతూ గుండ్లకమ్మ గేట్లు దెబ్బతిని 14 నెలలు దాటినా నేటికీ మరమ్మతులకు చేపట్టలేదన్నారు. కాలువలు నాచుతో నిండిపోవడంతో దిగువ భూములకు నీరురాని పరిస్థితి ఉందన్నారు. దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో తక్షణమే కాలువలు పూడిక తీసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. స్పందించిన డిఎస్ఇ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11న 3వ గేటు సంబంధించి టెండర్లు ఓపెన్ చేస్తామన్నారు. అనంతరం మరమ్మతులు చేయిస్తామన్నారు. అప్పటి వరకూ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గేటు వల్ల ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. వర్షాధారంగా వచ్చిన టిఎంసిల నీటిని నిల్వచేసి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిఇ నాగమూర్తితో నాయకులు చరవానిలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల అనిల్ ,చిరుకూరి వెంకట్రావు, పొణకల శ్రీను పాల్గొన్నారు.

ప్రాజెక్టు డిఇఎస్ఇకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మాజీ ఎమ్మెల్యే 'ఉడుముల'కు మాతృవియోగం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన మాతమూర్తి ఉడుముల ఆదిలక్ష్మమ్మ(92) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆదిలక్ష్మమ్మ పార్థివ దేహాన్ని మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కెపి.కొండారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి జివి.నారాయణరెడ్డి తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కొనకనమిట్ల మూరబోయిన మురళీకృష్ణ, మరిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వేణు, పంచాయతీరాజ్ డిఇ శ్రీధర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి, గొంగటి జనిఫా , మాజీ ఉపాధ్యక్షులు ఉనం శ్రీనివాసులు, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ తిరుపతిరెడ్డి, పొదిలి తహశీల్దారు అశోక్‌రెడ్డి, ఎస్ఐ బ్రహ్మ నాయుడు, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పెద్ద వెంకటరెడ్డి, యుఆర్‌డి రావూరి జనార్దన్, రేగడపల్లి, చిన్నారికట్ల సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, నాయకులు గునుపూడి భాస్కర్, జి.శ్రీను, కల్లం సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, మంచికలచిన్న కోటేశ్వరరావు, రామకృష్ణారావు, వెంకటరెడ్డి, పొదిలి మాజీ ఎంపిపి కోవెలకుంట నరసింహారావు, మాజీ జడ్‌పిటిసి సాయి, రాజేశ్వరరావు, రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింత చెరువు సత్యనారాయణరెడ్డి, సర్పంచులు ఉన్నారు. అనంతరం ఉడుముల ఆదిలక్ష్మమ్మ పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ఉడుముల ఆదిలక్ష్మమ్మ(ఫైల్)

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి తదితరులు

జర్నలిస్టు శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-మద్దిపాడు

సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలో జర్నలిస్టు దినోత్సవ వేడుకలు గురు వారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ సంతనూతలపాడు వార్త విలేకరి శిఖాకొల్లు శ్రీనివాసరావును వాసవీ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా ప్రతినిధి వివిఎస్. ప్రసాదరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు జి. బద్రి నారాయణ, మహిళా క్లబ్ అధ్యక్షురాలు జి. పద్మజ, వాసవీ, మహిళా క్లబ్‌ల కార్యదర్శులు వివి.శేషారావు చంద్రావతి, ఎఎంసి వైస్ చైర్మన్ జి. పాండురంగారావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు జి. శరత్ బాబు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు వి. మల్లేశ్వరరావు, సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు సన్మానం

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలం మోపాడు బంగ్లా గ్రామానికి చెందిన మట్లే చిన్న హజరత్తయ్య, రత్తమ్మ దంపతుల కుమారుడు రాహుల్ యాదవ్, మానస వివాహ వేడుకలు బుధవారం రాత్రి అమరావతిలో నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ , గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ జడ్‌పిటిసి మారుబోయిన హుస్సేన్ రావు దంపతులు, చిన్న హుస్సేన్ రావు దంపతులు, నరసింహా రావు దంపతులు, గిడ్డయ్య యాదవ్ దంపతులు, గంగరాజు యాదవ్ దంపతులు, మోహన్ రావు దంపతులు, జాజుల కొండలరావు దంపతులు, బైరబోయిన మహేష్ దంపతులు, మోరుబోయిన చలపతి దంపతులు, దారపనేని సుబ్బారావు, యర సింగ్ రాయుడు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-దర్శి

ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తోట తిరుపతిరావు కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాను వెనుకబడ్డ జిల్లాగా ప్రకటించాలన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. దొనకొండలో పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 10న దొనకొండ నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర 14 రోజులు పాటు 300 కిలోమీటర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందు వెంకటేశ్వర్‌రావు, కెవి. పిచ్చయ్య, ఉప్పు నారాయణ, యు.నాగరాజు, ఆదినారాయణ, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

జగనన్న పాలవెల్లువపై అవగాహన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలం చౌటపాచర్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపై మహిళలకు అవగాహన, రుణ మేళా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మరియదాసు మాట్లాడుతూ రాష్ట్ర జగనన్న పాలవెల్లువ పథకంలోని లబ్ధిదారులకు యర్రగొండపాలెం సొసైటీ బ్యాక్ ద్వారా రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ రుణాలతో మహిళలు పాడి పరిశ్రమ యూనిట్స్ పెట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మండల పశు వైద్యాధికారి నాగులమీరా మాట్లాడుతూ మహిళలు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. డిఆర్‌డిఎ వైఎస్ఆర్‌కెపి ఎపిఎం వెంకటయ్య మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి కలిగిన మహిళలకు బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి ద్వారా రుణాలు మంజూరు చేసి గేదెలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందా లాజర్, సర్పంచి బుజ్జిబాయి, మార్కాపురం ఆర్‌ఐపి రమాదేవి, పంచాయతీ సెక్రెటరీ పాండు రంగారావు, వెటర్నరీ అసిస్టెంట్ దీవెనమ్మ, వాలంటీర్లు, విఎఎలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఎం వెంకటయ్య

వధూవరులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

వివాహ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో దర్శికి చెందిన వైసిపి నాయకుడు శీలం శ్రీనివాసరెడ్డి, పద్మ దంపతుల కుమార్తె సాయిప్రియాంక, వెంకటేశ్వరరెడ్డి వివాహవేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు పోశం మధుసూదనరెడ్డి, ఇత్తడి దేవదానం, కోట రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, వైసిపి నాయకులు రాంభూపాల్‌రెడ్డి, చింతలపూడి శ్రీనివాస రెడ్డి, చింత శ్రీనివాసరెడ్డి, వాసుదేవరెడ్డి, తూము సుబ్బారెడ్డి, బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ సుబ్బారావు

సేవలు అభినందనీయం : డిఇఒ

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం పల్లెపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ ఆధ్వర్యంలో గురువారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా పల్లెపాలెం గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపట్నం పల్లెపాలెం నార్తు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ 'అందరూ చదవాలి – అందరూ ఎదగాలి' అనే ఉద్దేశంతో గ్రామంలో విద్యాభివృద్ధి కోసం 2015 నుంచి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శాంత కుమారి దంపతులు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలను అభినందించారు. విద్యార్థులు దాతల సేవలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి, కొత్తపట్నం బిఎస్ఎం జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ,వెంకట్రావు, శ్రీవాణి విద్యానికేతన్ కరెస్పాండెంట్ కోటేశ్వరరావు, వినుకొండయ్య, ప్రధానోపాధ్యాయులు మస్తాన్, కృష్ణ ప్రసాద్, తిరుమలబాబి, ఉపాధ్యాయులు కొక్కిలిగడ్డ సుబ్బా రావు, పరి వెంకట రావు, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల టీచర్లు సంధ్య శ్రీ, పల్లవి, శిరీష, శ్రీరామ్ హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, పిఆర్ఓ నాగరాజు, వంశీ, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిఎస్‌పురం ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా కనిగిరి ఎంపిడిఒ జివివి. మల్లికార్జునరావు నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరమ్మ ఉద్యోగోన్నతిపై నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కనిగిరి ఎంపిడిఒ మల్లికార్జునరావు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని నిరసన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి సమాధులను కూల్చిన వారిపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ మార్కాపురం 5వ వార్డుకు చెందిన ప్రజలు కోర్టు సెంటర్, ఉప కలెక్టర్, డిఎస్‌పి కార్యాలయాల ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 5వ వార్డు కౌన్సిలర్ మంగమూరి శ్రీను మాట్లాడుతూ మార్కాపురం పట్టణానికి కూత వేటు దూరంలో పెద్ద నాగులవరం గ్రామానికి వెళ్తే రహదారిలో సర్వే నంబరు 236లో సుమారు 12 ఎకరాల భూమిని హిందూ మాల సామాజికవర్గం వారికి గతంలో ప్రభుత్వం శ్మశాన వాటికకు కేటాయించినట్లు తెలిపారు. అయితే ఆ స్థలం తమదని, ఆ భూమికి సంబంధించిన పత్రాలు తమ ఉన్నాయని చెబుతూ మాజీ జెడ్‌పిటిసి జవ్వాజి రంగారెడ్డి,

కోర్టు సెంటర్ కూడలిలో నిరసన తెలుపుతున్న ప్రజలు

9వ వార్డు కౌన్సిలర్ సిరాజ్‌తుల్లా బేగ్, 23వ వార్డు కౌన్సిలర్ షేక్ సలీం, కుర్రాటి చెన్నకేశవులు ఆ భూమిని యంత్రాలతో చదును చేయించినట్లు తెలిపారు. అందులో సమాధులను సైతం కూల్చివేసినట్లు తెలిపారు. స్మశాన వాటిక చుట్టూ ప్రహరి నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఇది ఎక్కడి న్యాయం అంటూ ప్రశ్నిస్తే తమ భౌతిక దాడులకు దిగుతున్నారని వాపోయారు. కులం పేరుతో దూషిస్తూ దాడులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. స్మశాన వాటిక స్థలంలో ప్లాట్లు వేసి అమ్మేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరారు. ఆక్రమార్కులపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం అధికారులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి మురళీకృష్ణ, బత్తల పుల్లయ్య, ఎం. దర్గయ్య, చిలకపాటి లింగమయ్య, కె.చిన్న చెన్నకేశవులు, నూతలపాటి అచ్చయ్య, జి.చెన్నకేశవులు, జి. అంకయ్య, గురజాల చెన్నమ్మ, మంగమూరి నారసమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెత్తసేకరణ బుట్టలు అందజేస్తున్న సర్పంచి

చెత్తసేకరణ బుట్టలు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

పంచాయతీ పరిధిలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకే ప్రజలకు చెత్తసేకరణ బుట్టల పంపిణీ చేస్తున్నట్లు టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత తెలిపారు. ప్రజలకు చెత్తసేకరణ బుట్టులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు బుట్టలో పొడి చెత్త, నీలం రంగు బుట్టలో తడి చెత్తను వేసి పారిశుధ్యకార్మికులకు అందజేయాలన్నారు. ప్రజలు పనికిరాని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబు, ఉప సర్పంచి మక్కెన కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ సుందర్

వైద్య సేవలు పరిశీలన

ప్రజాశక్తి మద్దిపాడు

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుండ్లపల్లి వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ కేంద్రం వద్ద గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని డాక్టర్ సుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మంచాలకే పరిమితమైన రోగులను డాక్టర్ పరిశీలిస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి రోజూ హెల్త్ క్లినిక్‌కి వస్తున్న రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. పతి రోగికి సంబంధించిన సమాచారం భద్రపరచాలని విలేజ్ హెల్త్ క్లినిక్ ఆఫీసర్‌కు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, సిహెచ్‌ఒ కీర్తి, లక్ష్మి, సూపర్‌వైజర్ బాలకోటయ్య, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వైపాలెం విద్యార్థుల ప్రతిభ

యర్రగొండపాలెం : శింగరాయకొండలో లోని ఎఆర్‌సి అండ్ జివిఆర్ గవర్నమెంట్ కాలేజీలో ప్రకాశం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహి ంచిన అథ్లెటిక్స్ పోటీల్లో యర్రగొండపాలెం విద్యార్థులు అండర్-18 విభాగంలో సత్తా చాటారు. శ్రీ గౌతమి జూనియర్ కాలేజీకి చెందిన డి. ప్రవీణ్ వంద మీటర్ల లాంగ్ జంప్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన బి.నాగరాజు నాయక్ 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో ఏలూరులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొం టారని అథ్లెటిక్స్ కోచ్ డి.రాజు నాయక్ తెలిపారు.

ప్రమాదభరితంగా రోడ్డుమార్జిన్

వాహనచోదకుల ఆందోళన

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిఎస్‌పురం నుంచి డీజీపేట వెళ్లే రోడ్డు మార్జిన్ కొట్టుకు పోయింది. కంకర రాళ్లు లేచి ప్రమాదభరితంగా తయారైంది. దీంతో వాహన దారులు ఆందోళన గురవుతున్నారు. మైదుకూరు- శింగరాయకొండ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ తారు రోడ్డుకు ఇరువైపులా గోతులు తీశాడు. గోతులలో కంకర వేసి చదును చేయాల్సి ఉంది.సుమారు రెండు నెలలుగా పట్టించుకోలేదు. రోడ్డుకు ఇరువైపులా తారు రోడ్డును ఆనుకుని గోతులు తీసి ఉండడంతో వాహనాలు ఎదురైనప్పుడు మార్జిన్లు దిగాలంటే ఇబ్బందికరంగా ఉంది. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు మార్జిన్‌లు దిగాలంటే హడలి పోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డు మార్జిన్‌లో వాహనాలు దిగుబడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి పనులు పూర్తిచేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాద భరితంగా తయారైన రోడ్డు మార్జిన్

ఏసురాజుకు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణంలో ప్రకాశం జిల్లాలోని చారిత్రక పర్యాటక ప్రదేశాలు-పరిశీలన అనే అంశంపై ఎంఫిల్ పరిశోధన చేసినందుకుగాను యర్రగొండపాలెం మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన ఏసురాజుకు మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ పట్టాను విశ్వవిద్యాలయం ప్రదానం చేసింది. చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణం ఇన్‌ఛార్జి పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు చేతుల మీదుగా ఏసురాజుకు పట్టా అందజేశారు. ఈ పరిశోధనలో ప్రకాశం జిల్లాలో ప్రాచుర్యం పొందిన చీమకుర్తి గ్రానైట్, పాకల బీచ్, ఒంగోలులో దసరా నవరాత్రులలో జరిగే కళరాల ఉత్సవం, మార్కాపురం చెన్నకేశవ స్వామి దేవాలయం, త్రిపురాంతకం బాలత్రిపుర సుందరి దేవాలయం, భైరవకోన, వెంకటాద్రిపాలెం శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయం, కంభం చెరువు, నల్లమల అడవులలో కొలువైన వున్న పాలంక క్షేత్రం, చందవరం బౌద్ధరామాలు, ఒంగోలు జాతి గిత్తలు మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతని ఎంతో చక్కగా విశ్లేషించారు. ఈ పరిశోధన విశ్రాంత పర్యవేక్షకులుగా ఆచార్య చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైల ప్రాంగణం పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాసరావు, బోధనా సిబ్బంది శోభన్ బాబు, విశ్వనాథ శాస్త్రి, భూక్యా బాబూరావు, బోధ నేతర సిబ్బంది రమేష్ బాబు, మురళీధర్ రెడ్డి, పిహెచ్‌డి ఎంఫిల్ పరిశోధక విద్యార్థులు, ఎంఎ విద్యార్థులు ఏసురాజుని అభినందించారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో శ్రీకష్ణాష్టమి వేడుకలు పాఠశాల డైరెక్టర్ ఎస్‌కె.రజియా, ప్రిన్సిపల్ ఎస్‌కె. షరీఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. చిన్నారులు ఉట్టికొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జబీనా, అమేరస్వరీ, ప్రియదర్శిని, వరలక్ష్మి, మైమూన్, గీతా పాల్గొన్నారు. **శింగరాయకొండ :** శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రిన్సిపల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శ్రీకష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకష్ణుడు, గోపికల వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. భాష్యంహై స్కూల్‌లో శ్రీ కష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకష్ణుడు, గోపికల వేషధారణలతో సందడి చేశారు.

కనిగిరిలో రాధా, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

దర్శిలో ఉట్టికొడుతున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి

అనంతరం విద్యార్థుల సమక్షంలో భాష్యం విద్యాసంస్థల జోనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గణేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **టంగుటూరు :** స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీ కష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు వివిధ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ కార్యక్రమానికి హాజరై ఉట్టి కొట్టి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ కోటిరెడ్డి, ఎఒ రమణబాబు, వివిధ విభాగాలకు చెందిన అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **తర్లుపాడు :** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా తర్లుపాడులోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఉయభదాతలుగా దోగిపర్తి మల్లికార్జునరావు, ధర్మపత్ని నాగలక్ష్మీ, సూర్య ఆంజనేయులు ధర్మపత్ని సువర్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పౌండర్ ట్రస్టీ జవ్వాజి విజయభాస్కర్‌రావు, ఆలయ ఇఒ చెన్నకేవరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు వెంకట రమణాచార్యులు, సాయిమోహన్, నీలంతేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త కార్తీక్, భవనం రామకృష్ణారెడ్డి, గునిపూటి వెంకన్న, చక్కా మహాలక్ష్మమ్మ, చినమనగొండ అనంతలక్ష్మమ్మ, రవికుమారి, సంధ్య, ఏరువ పాపిరెడ్డి పాల్గొన్నారు. **దర్శి :** చలివేంద్రం కొండ నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలల్లో దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉట్టికొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు పోశం మధుసూధనరెడ్డి, ఇత్తడి దేవదానం, కోటా రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, వైసిపి నాయకులు రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 8 సెప్టెంబరు 2023

బంగారు బాపట్ల లక్ష్యసాధనలో..

జర్నలిస్టుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే కోన

ప్రజాశక్తి-బాపట్ల

భావితరాలకు బంగారు బాపట్లను అందించాలనే లక్ష్యసాధనలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. గురువారం బాపట్ల ప్యాడిసన్‌పేట జగనన్న కాలనీ హైవే పక్కన ఎమ్మెల్యే కోన రఘుపతి సమకూర్చిన ఐదు సెంట్ల స్థలంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా భవన నిర్మాణానికి ఆయన సొంత నిధులు రూ.ఐదు లక్షల నగదును జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అందజేశారు. బాపట్ల జిల్లాగా ఆవిర్భవించిన ఈ దశలో జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం రానున్న జర్నలిస్టులకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఎంతో పవిత్రమైన పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న విలేకరులు నిస్పాక్షికంగా వార్తలు రాసే జర్నలిజం నేటి తరానికి అవసరమన్నారు. ప్రతి విలేఖరి రాసే వార్తలు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఎవరు తప్పు చేసినా నిష్పక్షికంగా నిజాలను నిర్భయంగా వార్తల రూపంలో పత్రికల్లో ప్రతిబింబించే విధంగా జర్నలిస్టులు ఉండాలన్నారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు జర్నలిస్టులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఎక్కడైనా ఏ సమస్య ఉన్నా పత్రికల ద్వారా తేటతెల్లం చేయాలన్నారు. శాసనమండలి సభ్యులు పోతుల సునీత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా పాత్రికేయుల పాత్ర ఎంతో విశిష్టమైనదన్నారు. బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి తమ వంతుగా రూ.లక్ష అందజేస్తున్నట్లు ఆమె ప్రకటించారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

సర్వమత ప్రార్థనలతో జరిగిన బాపట్ల జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు, అంటరానితనం నిర్మూలన రాష్ట్ర అధ్యక్షుడు జి చార్వాక, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కర్లపాలెం జడ్పిటిసి సభ్యులు పిట్ల వేణుగోపాలరెడ్డి, ఎంపీపీ యారం వనజ, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, బాపట్ల టిడిపి ఇన్‌ఛార్జిత వేగేశన నరేంద్రవర్మ, పూర్వ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, సర్పంచి మాడ సుబ్రహ్మణ్యం, కోకి రాఘవరెడ్డి, పీటా బాబు, ఎజరయ్య, వర్తకమిత్ర డాక్టర్ కొత్తమాసు సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పోషకాహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-వేటపాలెం

గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు క్రమం తప్పకుండా ఇంటి వద్దకు పోషకాహారాన్ని అందించాలని బాపట్ల జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కే ఉమా పిలుపునిచ్చారు. వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పోషకాహార మాసోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఉమా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కోడిగుడ్డును అందించాలని అన్నారు. గర్భిణులు ప్రసవించిన వెంటనే ముర్రుపాలను శిశువుకు అందించాలని అన్నా రు. అదే చిన్నారికి అందించే తొలి టీకా అని వివరించారు. వేటపాలెం పిహెచ్‌సి వైద్యులు బాలరాజు మాట్లాడారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రావాలని అన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా వెల్ బేబీ షో నిర్వహించారు. సిరి చందన రియల్ ఎస్టేట్ వారు బహుమతులను అందజేశారు. ఈ సమా వేశానికి వచ్చిన అందరికీ చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని రోటరీ చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం అందజేశారు. ఈ కార్యక్ర మంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహన్‌రావు, కార్యదర్శి ఏవి సురేష్, చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుగుణరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సబ్జా పుష్పవల్లి, రోటరీ సభ్యులు బండారు రాజేష్, గౌరబత్తుని బాబురావు, దోగుబత్తి సుబ్బారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని పందిళ్లపల్లి రైతు భరోసా కేంద్రంలో మామిడి మీద యాజమాన్ చీడ పీడల మీద గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాట్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ ఓబయ్య మాట్లాడుతూ చీడపీడలను నివారించటానికి బార్డో మిశ్రమాన్ని మామిడిలో వినియోగించాలని, ఈ మిశ్రమం తయారీ విధానాన్ని తెలియజేశారు. డాట్ సెంటర్ సైంటిస్ట్ సురేఖ మాట్లాడుతూ మామిడిలో ఎరువుల యాజమాన్యం, సస్య రక్షణ చర్యలు వివరిస్తూ ప్రతి పురుగు మందులో వేప నూనె కలుపుకొని పిచికారీ చేసుకోవడం ద్వారా వివిధ రకాల పురుగుల గుడ్ల దశను నాశనం చేయొచ్చు అని పేర్కొన్నారు. డిఆర్‌సిడిఏ ఏ విజయనిర్మల మాట్లాడుతూ సైపర్మేత్రిన్ ఉండే పురుగు మందులను మామిడిలో వాడొద్దని సూచించారు. డిహెచ్‌ఓ జెన్నమ్మ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ రకాల పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓ అలేఖ్య ఇరిగేషన్ ఏఈ పవన్, ఎంఏఏబి చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, రైతులు హాజరయ్యారు. నల్ సబ్‌స్క్రైబ్ చేసుకోవటం ద్వారా వివిధ పంటల సాగు, సందేహాలు, సూచనలు తెలుసుకోవచ్చని తెలిపారు.

వెల్లలచెరువులో పోషణ వారోత్సవాలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

పౌష్టిక ఆహారంతోనే, తల్లి, బిడ్డ క్షేమమని అంగన్‌వాడీ టీచర్ తులసి తెలిపారు. గురు వారం మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో మెయిన్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ వారోత్సవాలను పురస్కరించుకొని పోషకాహార విలువలపై గర్భిణులకు, బాలింతలకు, చిన్నారు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ సరైన పౌష్టికాహారంతో శిశువుల్లో రక్తహీనతను నివారించవచ్చన్నారు. గర్భిణులు పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, వైసిపి నాయకులు ఆలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'గడప గడపకూ'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం భట్టిప్రోలు మండలంలో కొనసాగుతూనే ఉంది. గురువారం అద్దేపల్లి, భట్టిప్రోలు గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. లబ్ధిదారులకు ఇప్పటివరకు అందిన సహాయాన్ని ముద్రించిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి ఉదయభాస్కరి, గ్రామ సర్పంచి ధారా రవికిరణ్మయి, నాయకులు చెన్నయ్య, బాలాజీ, మల్లేశ్వరరావు, రెహమాన్, గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, గుమ్మడి సాంబశివరావు, ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అద్దేపల్లిలో మంత్రిని ప్రశ్నించిన మహిళలు

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాగార్జునను అద్దేపల్లి దళితవాడలో మహిళలు పలు రకాలుగా ప్రశ్నించారు. గడచిన నాలుగున్నర ఏళ్లుగా తమకు చేసిందేమిటని, దళితవాడలో కనీస రహదారులు గాని, మురుగునీటి పారుదల సౌకర్యం గాని, సరైన తాగునీరు గాని అందక ఇబ్బందులు పడుతున్నామని మంత్రి ఎదుట వాపోయారు. జగనన్న కాలనీలో నివేశన స్థలాలు సైతం ఇచ్చినట్లు ఇచ్చి మరల వెనక్కి తీసుకున్నారని, స్థలాలు ఉన్నవారికి ఒక్క ఇంట్లో రెండు మూడు ప్లాట్లు ఇచ్చి అర్హులైన లబ్ధిదారులను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత వాడలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి హామీలు ఇచ్చారు.

చంద్రబాబు గెలిస్తే 'సంక్షేమం' ఆగుతుంది: బాచిన

ప్రజాశక్తి-పంగులూరు

వైసిపిపైన, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపైన ప్రజలు చూపుతున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక అవాకులు చవాకులు పేలుతున్న చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు మొత్తం రద్దు చేస్తాడని, పేదల బతుకులు చిన్నాభిన్నం చేస్తాడనివైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం పంగులూరులోని మండల పరిషత్ కార్యాలయం దగ్గర జరిగిన కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలను మోసం చేయడానికి తాయిలాలు ప్రకటిస్తూ చంద్రబాబు నాయుడు ప్రజలను రెచ్చగొడుతున్నాడని, ఎన్ని మోసపు మాటలు చెప్పినా ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డిని ఆదరిస్తారని కృష్ణ చైతన్య అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రజల కష్టాలను తీర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, వైసిపిని ప్రజలు మరోసారి గెలిపించి అధికారం అందించాలని కోరారు. అధికారం చేపట్టినప్పటి నుంచి కరోనా సమయంలో కూడా జగన్ మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన నిలబడి ప్రజలను కాపాడుకునేందుకు కృషి చేశారని అన్నారు. అర్హులైన పెన్షన్ దారులు అందరికీ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పంగులూరు గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, ఎంపీడీవో రామాంజనేయులు, ఎంపీపీ తేల్లనాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకట సుబ్బారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ నియోజకవర్గ ప్రచార అధ్యక్షులు జంపానీ రవిబాబు, వైసిపి నాయకులు గుడిపూడి రామారావు, నల్లమల అజిల్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్రాలు పంపిణీ చేస్తున్న బాచిన కృష్ణ చైతన్య

సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న వైసీపీ: వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

పేద ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. గురువారం పట్టణం పరిధిలో ఉన్న ఎన్ఆర్అండ్‌పిఎం హైస్కూల్ ఆవరణలో జరిగిన పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పింఛన్లు విడతలవారీగా రూ.3 వేలు చేసి పేదలకు అందించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మల్లెల లలిత రాజశేఖర్, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, పొత్తూరి సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, గొట్టిపాటి ఎబినేజర్, కలవకూరి యానాదిరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, శిఖా సురేష్, కోలా శివ, కళ్యాణం విజయ్ ప్రకాష్, సల్లూరి అనిల్, షేక్ రియాజ్, డొక్కా ప్రవీణ్, అన్నం సతీష్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రామచంద్రారెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్: కోన

ప్రజాశక్తి-బాపట్ల

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పింఛన్ అందజేస్తుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. గురువారం బాపట్ల మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగిన కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన వృద్ధాప్య, వితంతు, వికలాంగులను గుర్తించి వారిని పెన్షన్ల ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. బాపట్ల పట్టణంలోని 34 వార్డుల్లో కొత్తగా మంజూరైన 283 పెన్షన్లను కోన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్, కోకి రాఘవరెడ్డి, మల్యాద్రి, సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు, లబ్ధిదారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్ర రత్న పాఠశాల భవనాల ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలోని ఆంధ్రరత్న ప్రభుత్వ పాఠశాలలోని నూతన భవన నిర్మాణాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా 2 కోట్ల 45 లక్షల 84 వేల రూపాయలతో ఆంధ్రరత్న నూతన బిల్డింగ్, సిసి రోడ్లు నిర్మించామని, పట్టణంలో ప్రజల అవసరాల మేరకు ప్రభుత్వం నుంచి నిధులను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోట్ల రూపాయలతో ఇంత చక్కటి పాఠశాలలను నిర్మించిన ఘనత ఒక్క సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్లలో కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

ప్రజాశక్తి-బాపట్ల

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో యాత్రకు యేడాది పూర్తయిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట అంజిబాబు ఆధ్వర్యంలో బాపట్లలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి జేడి శీలం హాజరయ్యారు. బాపట్ల పట్టణంలోని జిబిసి రోడ్డు, రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నుంచి జమ్ములపాలెం రోడ్, అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజు, సాగర్, ఎస్‌విఆర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఖాతాదారుల సేవలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుంటుందని బ్యాంకు మేనేజర్ ఏ శ్రీకాంత్ అన్నారు. చెరుకుపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో 118వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. చెరుకుపల్లి శాఖ వార్షికాదాయం 115 కోట్లుగా నమోదయిందని, 1969లో ఏర్పాటు చేసిన చెరుకుపల్లి శాఖ గత 54 సంవత్సరాలుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు కలిగిఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఖాతాదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రాష్ట్రంలో ఎన్నికలు మరో ఆరు నెలల్లో వచ్చే అవకాశం ఉందని నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధపడి ఉండాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సూచించారు. భట్టిప్రోలు కన్యకా పరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి టిడిపి మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని కొన్ని సర్వేలు రాష్ట్రంలో 15 నుంచి 16 ఎంపీ స్థానాలు కూడా గెలిచే అవకాశం ఉన్నట్లుగా చెబుతున్నాయని, దీని కారణంగానే చంద్రబాబుపై లేనిపోని ఆరోపణ చేస్తూ అధికార పార్టీ భయపెట్టేందుకు చూస్తోందని విమర్శించారు. కార్యకర్తలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని, కేసులు పెట్టినా వాటిని ఛేదించుకుని ఎలా బయటకు రావాలో మనకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టి మల్లికార్జునరావు, ఎడ్ల జయశీలరావు, కుక్కల వెంకటేశ్వరరావు, కనపర్తి సుందర్రావు, ఆదిన బసవ పున్నయ్య, సిరాజు తదితరులు ఉన్నారు.

తప్పుగా నమోదైంది 68 దరఖాస్తులే..

- తొలగించిన ఓట్ల పునఃపరిశీలన పూర్తి - కలెక్టర్ రంజిత్‌బాషా వెల్లడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓటర్ల పేర్ల పున్ణపరిశీలన, విచారణ ప్రక్రియ పూర్తయ్యిందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. తొలగించిన ఓట్లలో 68 దరఖాస్తులు మాత్రమే తప్పుగా నమోదయ్యాయన్నారు. 55 దరఖాస్తులు నిబంధనల ప్రకారం సరైన పద్ధతిలో నమోదు జరగలేదన్నారు. మిగిలినవన్నీ నిబంధనలననుసరించి పక్కాగా తొలగించినవేనని ఆయన స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్లో గురువారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి పక్కాగా ఓటర్ల జాబితా రూపొందిస్తున్నామని చెప్పారు. గత ఏడాది జనవరి ఆరో తేదీ నుంచి ఇప్పటి వరకు బాపట్ల జిల్లాలో ఓటర్ల జాబితా నుంచి 57,302 మంది ఓటర్లను తొలగించామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పక్కాగా మరోసారి పరిశీలన, క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ చేపట్టామన్నారు. మతులు, శాశ్వత వలసలు, ఇతర కారణాలతో నిబంధనల ప్రకారమే ఓట్ల జాబితా నుంచి ఓటర్లను తొలగించిన విషయాన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఆయన వివరించారు. ప్రతి ఓటరు వివరాలు, దరఖాస్తులో పొందుపరచిన ధవీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన, విచారణ తదుపరి మతులు, శాశ్వత వలసలు, తదితర కారణాలతో ఉన్నవారిని తొలగించామన్నారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకతతో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పొరపాట్లు, సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా జిల్లా ఎన్నికల అధికారి దష్టికి తీసుకురావచ్చన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి, కలెక్టరేట్ ఏవో గోపాలకష్ణ, బిజెపి నాయకుడు కె.కోటేశ్వరరావు, వైసిపి నాయకులు కె.వి.రామకష్ణ, టిడిపి నాయకులు షేక్ ఎం.డి. గౌస్‌బాషా పాల్గొన్నారు.

'ఉగ్ర' చొరవతో సమస్య పరిష్కారం

- టిడిపి అభ్యర్థులు గెలిచినా.. ప్రకటించకుండా కాలయాపన
- మాజీ ఎమ్మెల్యే రంగంలోకి దిగడంతో ఎట్టకేలకు ప్రకటించిన అధికారులు

మాట్లాడుతున్న ఉగ్రనరసింహారెడ్డి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని వాలిచర్ల హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా తెలుగుదేశం పార్టీకి చెందినవారు ఎన్నికయ్యారు. కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బలపరిచిన అభ్యర్థి చైర్మన్‌గా ఎస్‌కె ఖాశింవలి, వైస్ ఛైర్మన్‌గా కత్తి సుశీల ఎన్నిక కావడం జరిగింది. గతంలో జరిగిన ఈ ఎన్నికల్లో వారు గెలిచినా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు వారిని ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారు. చివరకు హైకోర్టును ఆశ్రయించడంతో వీరిని ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా ప్రకటించాలని ఉత్తర్వులు వచ్చాయి. అయినా కూడా అధికారులు నాన్చుడుధోరణితో వ్యవహరిస్తుండటంతో గురువారం ఉగ్ర రంగంలోకి దిగారు. అధికారులతో వాదనకు దిగారు. దీంతో ఎట్టకేలకు అధికారులు టిడిపి బలపరిచిన అభ్యర్థులు గెలిచినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతి రెడ్డి, దేవి రెడ్డిరఘునాథ కాశిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, మురారి నరసయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, ముబ్వా రంగసాయి, కూరాకు బాలనారాయన, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు ఆలా బసవయ్య, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-చీరాల

జనవిజ్ఞానవేదిక 17వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, కోశాధికారి మాల్యాద్రి ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. జనవిజ్ఞానవేదిక ఒక సైన్సు ప్రచార సంస్థ. సమాజానికి సైన్స్ ఫలాలను సామాన్య ప్రజలకు అందేటట్లు చూడటం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ(హెచ్) ప్రకారం శాస్త్రీయ దక్పథం పెంపొందించడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యమన్నారు. సమాజంలో శాస్త్రదక్పథంతో సంబంధం లేకుండా జరుగుతున్న అన్యాయాలను, మూఢ నమ్మకాలను ఎదిరించి సామాన్య ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తుందన్నారు. ఈ సంస్థకు 2005 సంవత్సరంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని, విస్తతంగా సైన్స్ ప్రచారం చేసిన కషికి గానూ భారత ప్రభుత్వం జాతీయ బహుమతి ఇచ్చిందన్నారు. ఈ నెల 9, 10 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలకు ప్రజలను కోరారు. యుటిఎఫ్ బండి భిక్షాలబాబు, కెవిపిస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజు, సాంస్కతిక విభాగం యు.దక్షిణామూర్తి, జెవివి నాయకులు వెంకటేశ్వర్లు, హేమంత్ పాల్గొన్నారు.

నాణెంను ఆవిష్కరిస్తున్న జనార్థన్ దంపతులు

ఎన్టీఆర్ స్మారక నాణెం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బొమ్మతో ముద్రించిన రూ.100ల నాణెంను టిడిపి రా ష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు ఆవిష్కరించారు. స్థానిక బికె ఎన్‌క్లేవ్‌లోని దామచర్ల నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నాణెంను ఆవిష్కరించి 3వ డివిజన్‌కు చెందిన మైనారిటీ నాయకులు షేక్ అరిఫాకు అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బొమ్మ కలిగిన 100 రూపాయలు కాయిన్ ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నాణెంను విడుదల చేయడం తెలుగు వారందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో దామచర్ల సతీమణి నాగ సత్యలత, షేక్ మస్తాన్ వలీ పాల్గొన్నారు.

సిపిఎం పాదయాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-దొనకొండ

ప్రకాశం జిల్లాను సమగ్రాభివృద్ధి చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, జిల్లాకు రూ.10 వేల కోట్లు కేటాయించి అభివృద్ధి చేసి ప్రజలకు ఉపాధి చూపాలని కోరుతూ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం దర్శి డివిజన్ సభ్యులు తాండవ రంగారావు కోరారు. దొనకొండలో పాదయాత్ర కరపత్రాలను ప్రజలకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడిందని దొనకొండలో 25 వేల ఎకరాల ప్రభుత్వ భూములలో పారిశ్రామిక కేంద్రం ఏర్పాటు చేసి ప్రత్యక్ష్యంగా లక్ష మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని 2014లో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిందన్నారు. 9 ఏళ్లు గడిచినా నేటికీ ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. చందవరం, లక్ష్మీపురం, దర్శి, కురిచేడు, కనిగిరి ప్రాంతాలకు మంచినీరు అందించే ప్రాజెక్టులు 40 ఏళ్లనాడు నిర్మించినవి కావటంతో ప్రాజెక్టు శిథిలావస్థకు చేరి ప్రజలకు మంచినీరు అందటం లేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో దొనకొండ మండలాన్ని చేర్చాలని కోరుతూ పాదయాత్ర జరుగుతుందన్నారు. సీపీఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ అధిక ధరలను తగ్గించాలని, గ్యాస్ రూ.400కే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రను సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ పెనుమల్లి మధు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు కుందుర్తి అనీల్, శ్రీనివాసరావు, చంటి కిరణ్‌కుమార్, ఉదయ్‌కుమార్, నాగార్జున, సాయిరాం పాల్గొన్నారు.

దొనకొండలో కరపత్రాలు పంపిణీ

కరపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

20 రోజులుగా పొదిలి పట్టణంలో మంచినీటి ఎద్దడి

ప్రజాశక్తి-పొదిలి

గత 20 రోజులుగా పొదిలి పట్టణంలో మంచినీటి ఎద్దడి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత నెలలో సాగర్ కాలువకు నీరు వదిలినా పూర్తిస్థాయిలో రాకపోవడంతో పట్టణంలో ఎక్కడిక్కడ నీటి సమస్య ముందుకు వస్తోంది. కాలం చెల్లిన పైపులు, అధికార యంత్రాంగం సమన్వయ లోపం, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వెరసి పట్టణ ప్రజలకు తీవ్ర ఆవేదన, ఆందోళనలను మిగులుస్తున్నాయి. ఈ క్రమంలో నీటి ఎద్దడి నివారణకు సమాధానం చెప్పేవారు లేక ప్రజలు రోడ్డెక్కుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం పట్టణంలోని ఒంగోలు రోడ్డులో బాప్టిస్ట్‌పాలెం వాసులు తమ నీటి కష్టాలు ఓర్వలేక ఒంగోలు-కర్నూలు జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. దీంతో ఒక్కసారిగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సుమారు నెల రోజుల క్రితం తాము మంచినీటి కోసం రోడ్డెక్కినా అధికారులు తాత్కాలికంగా ట్యాంకరు నీటిని సరఫరా చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా తాగేందుకు కూడా సాగర్ మంచినీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్నా సమాధానం చెప్పేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాస్తారోకోతో అటుగా వస్తున్న అంబులెన్స్ కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుంది. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని ప్రజలకు అంబులెన్స్ ఉందని చెప్పడంతో వాళ్లు దానికి దారిచ్చారు. దీంతో పోలీసులు అంబులెన్స్‌ను అక్కడి నుంచి పంపించారు.

అంబులెన్స్‌కు దారిస్తున్న ప్రజలు

ఉత్సాహంగా మహాశక్తి ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' లో భాగంగా 'మహాశక్తి' చైతన్యయాత్ర ప్రచార కార్యక్రమం గురువారం ఒంగోలు నగరంలోని 22, 36, 49, 15వ డివిజన్‌లలో చేపట్టారు. మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు మహిళా నాయకులు డివిజన్‌లో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ ప్రకటించన సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పలపాటి నాగేంద్రమ్మ, పసుపులేటి సునీతా, బీరం అరుణారెడ్డి, కె.కుసుమకుమారి, నాళం నరసమ్మ, గంగవరపు పద్మ, కొక్కిలగడ్డ లక్ష్మి, పెద్దిశెట్టి వరలక్ష్మి, ఆర్ల వెంకట రత్నం, క్లస్టర్ ఇంచార్జి జూటూరి కష్ణ, పి హగ్గయ్యరాజు, 15 డివిజన్ అధ్యక్షులు పోగుల శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఉద్యోగులకు అండగా ఎపిజిఈఎఫ్ - రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. స్థానిక పాత జెడ్పీ సమావేశ మందిరంలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులపై ఏపిజీఈఎఫ్ ఉద్యమిస్తుందని, వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని వివరించారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రిని పలు దఫాలుగా కలిసి చర్చించామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ ప్రక్రియ వేగవంతం అయిందన్నారు. జిపిఎస్‌పై త్వరలోనే ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల చివరి నాటికి డిఏ బకాయి బిల్లులు, సరెండర్ బిల్లులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంఘం పక్షాన కూడా ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న కాకర్ల వెంకటరామిరెడ్డి

జిల్లా ఛైర్మన్‌గా ఎండ్లూరి చిట్టిబాబు ఏకగ్రీవం

ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా ఛైర్మన్‌గా ఎండ్లూరి చిట్టిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి అరవపాల్ నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా ఛైర్మన్‌గా రెండో సారి ఎండ్లూరి చిట్టిబాబును నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పదవీ కాలం మూడు సంవత్సరాలు ఉంటుంది. అలాగే కార్యవర్గాన్ని, గ్రామ, వార్డు సచివాలయ సంఘం నూతన వర్గాన్ని కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన బాడీ ఉద్యోగుల సమస్యలపై పోరాడాలన్నారు. అదే విధంగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఉద్యోగికి ఏ సమస్య వచ్చినా సంఘం అండగా నిలుస్తుందని వారిలో మనోధైర్యం నింపాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలతో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.